## వాడవాడలా క్రిస్టమస్ వేడుకలు





వివరాలు లోపలి పేజీల్లో..

18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## ఎన్టీఆర్ - కృష్ణా
గురువారం 26 డిసెంబర్ 2024 | పేజీలు 8

- స్వరాజ్య మైదానంలో ఆక్రమణలు
- అంబేద్కర్ సాక్షిగా కుదించుకుపోతున్న అంబేద్కర్ స్మృతివనం
- అంబేద్కర్ స్మృతి వనంలో డ్వాక్రా బజార్‌కు అనుమతులేవి?
- ఇంతకీ డ్వాక్రా బజార్ ప్రభుత్వం నిర్వహిస్తుందా ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణా?
- ప్రభుత్వం జారీ చేసిన జీవోలో అసలు ఏముంది
- ఇంతకీ అభ్యుదయ డ్వాక్రా స్టేట్ కమిటీకి ఇచ్చినట్లు ఆధారాలున్నాయా
- స్వరాజ్య మైదానం స్థలంలో డ్వాక్రా బజార్‌కు ఎంత కేటాయించారు ఇప్పుడెంత వారు ఆక్రమించారు
- ఎన్టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం అంతా చుట్టుపక్కలే ఉన్న కన్నెత్తి చూడడం లేదు ఎందుకు
- ప్రైవేట్ వ్యక్తులు షెడ్డు వేసుకొని డ్వాక్రా మహిళల వద్ద అక్రమంగా డబ్బులు వసూలు చేస్తుంటే అధికార యంత్రాంగం ఏం చేస్తుంది
- ప్రజాప్రతినిధులు సైతం అవాక్కవుతున్నారంటే ఏ స్థాయిలో పైరవీలు జరిగాయో?
- సెర్ప్, డీఆర్‌డీఏని కాదని చేస్తున్న ఆ మహిళ ఎవరు?




# అంతా గప్ చిప్...

ప్రభుత్వం మాదే.. మేం ఏం చెబితే అదే వినాలి.. కలెక్టర్ అయినా కిందిస్థాయి అధికారులైనా కాదని ధిక్కరిస్తే పై నుంచి కాల్స్ చేపిస్తాం... ఏంటి ఇదంతా అనుకుంటున్నారా అవును మీరు విన్నది నిజమే డ్వాక్రా బజార్ పేరుతో బందర్ రోడ్డు స్వరాజ్య మైదానంలో వెలసిన భారీ షెడ్డు అందులో నిర్మించిన స్టాల్స్‌లో జరుగుతున్న వసూళ్లే నిదర్శనం.

(విజయవాడ బ్యూరో, డిసెంబర్ 25, మేజర్ న్యూస్)

వివరాలు 2లో...




## చిట్టి చేతులకు..
# గట్టి ట్యాగ్

2





విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : పశ్చిమ నియోజకవర్గం లో నివసిస్తున్న ప్రజలందరికీ నిరంతరాయంగా తాగునీటి సౌకర్యం కల్పించాలనేదే తమ లక్ష్యమని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సత్యనారాయణ (సుజనా)చౌదరి అన్నారు. బుధవారం మధ్యాహ్నం 40వ డివిజన్లోని లారీ స్టాండ్ వద్ద 330 లక్షలతో 15వ ఆర్థిక సంఘం నిధులతో నూతనంగా నిర్మించిన 1500 కిలో లీటర్ల సామర్థ్యం గల రిజర్వాయర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా 2

## నిరంతరాయంగా మంచి నీరు

# అంతా గప్ చిప్...

**స్వరాజ్య మైదానంలో ఆక్రమణలు**

**అంబేద్కర్ సాక్షిగా కుదించుకుపోతున్న అంబేద్కర్ స్మృతివనం**

**అంబేద్కర్ స్మృతి వనం లో డ్వాక్రా బజార్ కు అనుమతులేవి?**

**ఇంతకీ డ్వాక్రా బజార్ ప్రభుత్వం నిర్వహిస్తుందా ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణా?**

**ప్రభుత్వం జారీ చేసిన జీవోలో అసలు ఏముంది**

**ఇంతకీ అభ్యుదయ డ్వాక్రా స్టేట్ కమిటీకి ఇచ్చినట్లు ఆధారాలున్నాయా**

**స్వరాజ్య మైదానం స్థలం లో డ్వాక్రా బజార్ కు ఎంత కేటాయించారు ఇప్పుడెంత వారు ఆక్రమించారు**

**ఎన్టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం అంతా చుట్టుపక్కలే ఉన్న కన్నెత్తి చూడడం లేదు ఎందుకు**

**ప్రైవేట్ వ్యక్తులు షెడ్లు వేసుకొని డ్వాక్రా మహిళల వద్ద అక్రమంగా డబ్బులు వసూలు చేస్తుంటే అధికార యంత్రాంగం ఏం చేస్తుంది**

**ప్రజాప్రతినిధులు సైతం అవాక్కవుతున్నారంటే ఏ స్థాయిలో పైరవీలు జరిగాయో?**

**సెర్ఫ్, డీఆర్డీఏని కాదని చేస్తున్న ఆ మహిళ ఎవరు?**

**విజయవాడ బ్యూరో, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ :** స్వరాజ్యమైదానం గత ప్రభుత్వం ఈ స్థలాన్ని సాంఘిక సంక్షేమ శాఖకు అప్పగించి అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. ఈ స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ప్రభుత్వం మారాక అందరి కన్ను స్వరాజ్య మైదానంపైనే అంటే అంబేద్కర్ స్మృతి వనంపైనే పడింది. ఇంకేముంది డ్వాక్రా బజార్ పేరుతో మహిళలు వారి స్వస్థలాలతో తయారు చేసిన ఉత్పత్తులు అమ్మకాల పేరుతో భారీ దోపిడీకి తెరలేపింది ఓ కమిటీ. ముఖ్యంగా అభ్యుదయ డ్వాక్రా స్టేట్ కమిటీ లీడ్ తీసుకొని సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ను కలిశామని డ్వాక్రా బజార్లు పెట్టుకోమన్నారని ప్రచారం చేసుకుంటూ స్వరాజ్య మైదానంలో కొంత మేర స్థలంలో షెడ్ ల నిర్మాణం చేపట్టారు. అయితే డ్వాక్రా బజార్ అంటే అన్ని శాఖలు ఇన్వాల్వ్ మెంట్ అయి షెడ్ ల నిర్మాణం టెండర్ లు పిలిచి ఆ స్టాళ్ళ అద్దెలు విఎంసి చేపడుతుంది. కాని ప్రస్తుతం కథ పూర్తిగా మారిపోయింది. అధికారుల ఇన్వాల్వ్ మెంట్ లేకుండానే స్వరాజ్య మైదానంలో భారీ షెడ్లను నిర్మించేశారు. అంతేకాకుండా మొదట్లో కొంతమేర షెడ్డు వేసి ప్రస్తుతం కలెక్టర్ క్యాంపు కార్యాలయం ఎదురుగానే స్థలం మొత్తాన్ని ఆక్రమించి షెడ్ లు నిర్మించి మరీ స్టాల్స్ విక్రయించేస్తున్నారు.

డ్వాక్రా బజార్ నిర్మాణంకు సంబంధించి ఏ శాఖ అధికారులను



సంప్రదించినా మాకు తెలియదని చెప్పడం గమనార్హం. ప్రధానంగా రోడ్లపైన చిన్న బండి పెడితేనే నానా యాగి చేసే అధికారులు స్వరాజ్య మైదానంలో భారీ షెడ్లు వేసి పదుల సంఖ్యలో స్టాల్స్ నిర్మాణం చేపట్టి ప్రారంభించేసినా అధికారులు కన్నెత్తి చూపకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుంది. మరోవైపు స్థలం సాంఘిక సంక్షేమ శాఖ పర్యవేక్షణలో ఉన్న ఆ శాఖ అధికారులు నోరు మెదపడం లేదు. డ్వాక్రా బజార్ నిర్వహించాల్సింది సెర్ఫ్, డిఆర్ డిఎ.. కాని ఆశాక జోక్యం లేదు. సాధారణంగా డ్వాక్రా బజార్ నిర్మాణం కు సంబంధించి ఫైర్ అనుమతి లేకపోవడం గమనార్హం. మరోవైపు కరెంటు కూడా అంబేద్కర్ పాయింట్ నుంచే లాక్కోవడం మరింత అనుమానాలను రేకెత్తిస్తుంది.

మరోవైపు సదరు సొసైటీ సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ను కలిశామని మీకు ఎక్కడ స్థలం కనబడితే అక్కడ వేసేసుకోండి అని చెప్పినట్లుగా దానికి సపరేటు జీవో కూడా ఉందని చెప్పారనడంతోనే స్వరాజ్య మైదానంలో నే షెడ్ ల నిర్మాణం చేపట్టినట్లు ఆ కమిటీ పేర్కొంటుంది. అయితే స్వరాజ్య మైదానం చుట్టుపక్కలే కలెక్టర్, జెసి, ఆర్డీవో, సబ్ కలెక్టర్ కార్యాలయాలు ఉన్న ఇప్పటిదాకా స్వరాజ్య మైదానం వైపు కన్నెత్తి చూడకపోవడం కొసమెరుపు. మరోవైపు షెడ్ ల నిర్మాణం కోసం 50 లక్షలకు




పైగా ఖర్చు పెట్టామని ఇందులో 150 స్టాల్స్ వేశామని నిర్వాహకులు చెబుతున్నారు. మేం లీడ్ తీసుకొని చేయడం వలనే పేదవారు తమ ఉత్పత్తులను అమ్ముకుంటున్నారని నిర్వాహకులు చెబుతున్నారు. అయితే ఒక్కో స్టాల్ పేద మహిళల కాడనుంచి రోజుకు వెయ్యి రూపాయల దాకా వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరీ ముఖ్యంగా క్యాంటీన్ల పేరుతో వారి వద్ద నుంచి వేలల్లో వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఇదంతా అధికారులకు కొంతమంది ఫిర్యాదుల రూపంలో వెల్లిబుచ్చినా పట్టీ పట్లనట్లుగా అధికారులు వ్యవహరిస్తుండడం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. అయితే డ్వాక్రా బజార్ లో శానిటేషన్ సిబ్బందిని విఎంసి కేటాయించకపోయినా స్వరాజ్య మైదానంలో రెగ్యులర్ గా క్లీనింగ్ కి వచ్చే పారిశుద్ధ్య కార్మికులతో డ్వాక్రా బజార్ ను క్లీన్ చేపిస్తున్నట్లు సమాచారం. అయితే మహిళలకు మేలు చేద్దామని డ్వాక్రా బజార్ పెట్టామని చెబుతున్న ఆ కమిటీ పై అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. మహిళలు వాల్ల ఉత్పత్తులను వారు అమ్ముకునే క్రమంలో ఈ సొసైటీ లాభాపేక్షగా ఎందుకు ఆలోచిస్తుంది. అధికారుల గైడ్ లైన్స్ లేకుండా అనుమతులు లేకుండా షెడ్లు నిర్మించేసి ఇప్పుడు ఆ డబ్బులు డ్వాక్రా మహిళల వద్ద నుంచి వసూలు చేయడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. సాధారణంగా విఎంసి స్టాల్స్ నుంచి అద్దె తీసుకుంటే 200 నుంచి 500 రూపాయలలో అయిపోతుంది. కాని ఇక్కడ ఏకంగా 500 నుంచే స్టాల్స్ కేటాయింపులు జరుగుతున్నాయి. నిజంగా ఆ కమిటీకి పేద మహిళలంటే వారి ఉత్పత్తులపై అంత ప్రేమే చూపిస్తే ఉచితంగా స్టాల్స్ నిర్మించి ఇస్తే బావుంటుందని పలువురు భావిస్తున్నారు. చూడాలి కలెక్టర్ తో పాటు అధికారులు ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని అక్కడ ఆ కమిటీ దోపిడీని అడ్డుకొని మహిళలకు ఉచితంగా స్టాల్స్ ఇప్పిస్తారా లేక యధేచ్ఛగా వారి దోపిడీకి ఇప్పటిదాకా సహకరించిన విధంగానే సహకరిస్తారా అనేది.





# చిట్టి చేతులకు గట్టి ట్యాగ్






**భవానీ దీక్షా విరమణల్లో అద్భుత ఫలితాలిస్తున్న క్యూఆర్ కోడ్ చైల్డ్ ట్యాగ్**

**అయిదు రోజుల్లో తప్పిపోయిన 10 మంది చిన్నారులు**

**చైల్డ్ మానిటరింగ్ సిస్టమ్‌తో తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులు**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ చొరవతో ఈసారి భవానీ దీక్షా విరమణల్లో ప్రవేశపెట్టిన చైల్డ్ మానిటరింగ్ సిస్టమ్ (సీఎంఎస్) క్యూఆర్ కోడ్ చైల్డ్ ట్యాగ్ అద్భుత ఫలితాలిస్తోంది. అయిదు రోజుల్లో తప్పిపోయిన మొత్తం పదిమంది చిన్నారులను ఈ సాంకేతికత సహాయంతో తల్లిదండ్రులు చెంతకు సురక్షితంగా చేర్చారు. భవానీ దీక్షా విరమణల సందర్భంగా దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించేందుకు వచ్చే అయిదేళ్లలోపు పిల్లల చేతికి క్యూఆర్ కోడ్ ట్యాగ్‌లను జిల్లా యంత్రాంగం వేస్తోంది. ఐసీడీఎస్ విభాగం నుంచి దాదాపు 60 బృందాలు రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, సిటీ ఎంట్రీ పాయింట్లు, క్యూలైన్లతో సహా వివిధ ప్రదేశాలలో చిన్నారులకు క్యూఆర్ కోడ్ రెస్ట్ బ్యాండ్‌ను ఏర్పాటు చేసే పనిలో నిమగ్నమయ్యాయి. బ్యాండ్‌ను చేతికి కట్టే సమయంలో మొబైల్ నంబర్‌తో సహా పిల్లలు, తల్లిదండ్రుల వివరాలను క్యూఆర్ కోడ్‌లో నిక్షిప్తం చేసి సర్వర్‌లో సేవ్ చేయడం జరుగుతోంది. ఒకవేళ పిల్లలు తప్పిపోయినట్లయితే, ఆ పిల్లలను గమనించిన వారెవరైనా ట్యాగ్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే పిల్లల పేరు, తల్లిదండ్రుల పేరు, తల్లిదండ్రుల ఫోన్ నంబర్, తల్లిదండ్రులకు ఫోన్ చేయడానికి లేదా వాట్సాప్ ద్వారా సంప్రదించడానికి ఆప్షన్లు కనిపిస్తాయి. దీంతో చాలా తేలిగ్గా తల్లిదండ్రులకు కాల్ చేసి పిల్లలను అప్పగించొచ్చు. ఈసారి కార్యక్రమంలో దాదాపు 12,000 మంది పిల్లలను ట్యాగ్ చేశారు. 10 మంది పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు విధి నిర్వహణలో ఉన్న పోలీసులు అప్పగించినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.



## నిరంతరాయంగా మంచి నీరు

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గం ప్రజలకు తాగునీటి సరఫరాల సమస్యలను దూరం చేసేందుకే రెండవ రిజర్వాయర్ను పశ్చిమ లో నిర్మించారని, 39, 40, 42 వ డివిజన్ల ప్రజలకు త్రాగునీటి సౌకర్యం ఈ రిజర్వాయర్ ద్వారా వస్తుందని, దాదాపు 20,000 ప్రజలకు త్రాగునీరు అందుతుందని అన్నారు. ఇప్పటివరకు కేవలం ఒక్క రిజర్వాయర్ ఉండటం వలన పశ్చిమ లోని ప్రజలకు వివిధ సమయాల్లో త్రాగునీటి సరఫరా జరిగేదని కానీ ఇప్పుడు రెండవ రిజర్వాయర్ నిర్మించడం వలన పశ్చిమ నియోజకవర్గం ప్రజలు అందరికీ ఒకే సమయంలో త్రాగునీటి సరఫరా జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో పశ్చిమ నియోజకవర్గం ప్రజలందరికీ నిరంతరాయంగా త్రాగునీటి సరఫరా ను కల్పించడమే తమ లక్ష్యమని అందుకు అనుగుణంగా కావాల్సిన వసతులు కల్పించాల్సిన సౌకర్యాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి తీసుకురాటానికి తాను కృషి చేస్తానని అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో కార్పొరేటర్లు ఆంజనేయ రెడ్డి, గుడివాడ నరేంద్ర, ఇర్ఫాన్, మరుపిళ్ళ రాజేష్, అర్షద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కరుణాకర్ బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి నా నియోజకవర్గంలో ఉండటం నాకు ఎంతో గర్వకారణం

## ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా



మొవ్వ (డిసెంబర్ 25) మేజర్ న్యూస్: నాట్య రాజధానైన కూచిపూడి నా నియోజకవర్గంలో నుండి నేను ప్రాతినిధ్యం వహించడం నాకెంతో గర్వకారణమని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఆయన బుధవారం సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ కూచిపూడి నాట్య అభివృద్ధిపై సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టి సారించారని వెల్లడించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సహకారంతో కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీఈనెల 27 నుంచి 29వతారీకువరకు నిర్వహించే కూచిపూడి పతాక స్వర్ణోత్సవాల వేడుకలు విజయవంతానికి నిర్వహిస్తున్న సమిష్టి కృషిఅభినందనీయమన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలోతొలిరోజు సాంస్కృతిక, పర్యాటక, సినిమా ఆటోగ్రఫీశాఖా మంత్రి కందులదుర్గేష్, రెండవ రోజు మైనింగ్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ముగింపు రోజున ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజులు పాల్గొంటారని వివరించారు. దేశ విదేశాలలో ప్రాచుర్యం పొందిన కూచిపూడి నాట్యానికి చిహ్నంగా ఏర్పాటుచేసిన పతాకం అరుదైన సంఘటనగా పేర్కొంటూ దానికి 50 సంవత్సరాల ఉత్సవ వేడుకలు నిర్వహించడం ముదావహమనివెల్లడించారు. ఎన్నో వ్యయ ప్రయాసలు గూర్చి నిర్వహిస్తున్న ఈ వేడుకలువిజయవంతానికి తామందరంపూర్తిసహకారం అందిస్తామని పేర్కొంటూ అహర్నిశలు పాటుపడుతున్న నిర్వాహకులను అభినందించారు. కూచిపూడి పతాక స్వర్ణోత్సవాల ద్వారా కూచిపూడి సంస్కృతి సంప్రదాయాలను ప్రజలకు మరింతచేరువచేయాలనే లక్ష్యంగా నిర్వహిస్తున్నఈ కార్యక్రమంలో పాల్గొనటానికి భారతదేశంలోని పలు రాష్ట్రాల నుంచే కాకుండా అమెరికా, రష్యా, జర్మనీ, జపాన్, రష్యా తదితర ప్రాంతాల నుంచి వస్తున్న కళాకారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ముగింపు రోజున రెండువేల మంది కళాకారులతో నిర్వహించే బృందనాట్యం కూచిపూడి చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించుకొని సువర్ణాచలలతో లిఖించుకునే అవకాశం లభించిందని ఆయన పేర్కొన్నారు. ఆయనతోపాటు ఉత్సవ కమిటీ కన్వీనర్ డాక్టర్.వేదాంతం వెంకట నాగ చలపతిరావు, నాట్య కళా పీఠం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, నిర్వాహక కమిటీ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం







**కంచికచర్ల డిసెంబర్ 25 మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ వెంకటేశ్వర క్లాత్ ఎంపోరియం, రోశయ్య బట్టల దుకాణం 58 వ వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకొని ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. నందిగామ ఐకాన్ కేర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన వైద్య శిబిరాన్ని రోశయ్య బట్టల దుకాణం యజమాని మండల సుధాకర్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 150 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఐకాన్ కేర్ కంటి ఆసుపత్రి వైద్యులు పలువురికి కంటి పరీక్షలు అవసరమని నిర్ధారించారు. నిర్వాహకులు మండల సుధాకర్ ఆధ్వర్యంలో గత దశాబ్దకాలంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, కంటి రోగులకు ఎందరికో వైద్య సేవలు అందించారు. కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యుత్ షాక్‌తో పంచాయితీ స్వీపర్ మృతి



**కోడూరు: మేజర్ న్యూస్ :** కోడూరు మండలం పిట్టల్లంక గ్రామంలో విద్యుత్ షాక్ తో పంచాయితీ స్వీపర్ తెనాలి రంగారావు (54) మృతి చెందాడు. స్థానిక పంచాయతీలో స్వీపర్ గా పని చేస్తున్న రంగారావు బుధవారం వాటర్ ట్యాంక్ నిండడంతో మోటలరు స్విచ్ ఆపేందుకు ప్రయత్నించగా కరెంట్ షాక్‌కు గురై పడిపోయాడు. వెంటనే స్థానికులు అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మరణించినట్లు తెలుస్తోంది మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నట్లు సమాచారం.

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**పామర్రు మేజర్ న్యూస్** పమిడిముక్కల మండలంలో గల 2 రెడ్డిపాలెంలు, ఇందిరమ్మ కాలనీ, ముదు రాజు పాలెం లలో ఈనెల 26వ తేదీ గురు వారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పమిడిముక్కల ట్రాన్స్ కో ఎఇ బి. శ్రీనివా సరావు తెలిపారు. విద్యుత్ లైన్ ల పైకి వచ్చిన చెట్ల కొమ్మలు నరుకుతున్న కార ణంగా ఉదయం 7 గంటల నుండి 11 గం టల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నా మన్నారు. కావున ఆయా గ్రామాల్లోని విని యోగదారులు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

# వైద్య వృత్తి భారం కాదు బాధ్యత



**కృత్తివెన్ను డిసెంబర్ 25 మేజర్ న్యూస్ :** పి ఎం పీగా వైద్య సేవలు అందిస్తున్న తెలగం శెట్టి వెంకట రమణ నాగేశ్వర రావును సీతనపల్లి సిఎస్ఐ చర్చిలో బుధవారం ఘనంగా సన్మానించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్న డాక్టర్ రమణను పలువురు అభినందించారు. ఎవరికీ అనారోగ్యం వచ్చిన ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి వైద్య సేవలు అందిస్తూ వైద్యం వృత్తిపట్ల నిబద్ధత కలిగిన వ్యక్తి గా గుర్తింపు తెచ్చుకున్నారని పలువురు కొనియాడారు. ఎంతోమంది పేద కుటుంబాలలో కనీసం వైద్యం చేయించుకోలేని వారికి సైతం వైద్యం ఉచితంగా అందించిన సందర్భాలు చాలానే ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు. వృద్ధులు ప్రతిరోజు డాక్టర్ రమణ కోసం ఎదురుచూస్తూ ఉంటారు అంటేనే ఆయన ప్రాముఖ్యత అర్థమవుతుంది. డబ్బులు ఉన్న లేకున్నా ఇచ్చిన ఇవ్వకున్నా వైద్యం అందిస్తూ అందరు మనలను పొందుతుంటున్న డాక్టర్ రమణని దుశ్శాలువాతో సన్మానించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో చాలా గ్రామాలలో ఆయన పర్యటిస్తూ ఎంతోమంది అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వారికి అనుక్షణం అందుబాటులో ఉంటూ ఔరా అనిపించుకుంటు న్నారు. ఎవరైనా ఎమర్జెన్సీ సమయంలో ఫోన్ చేస్తే అర్ధరాత్రి సమయంలో కూడా వైద్య సేవలు అందిస్తారు. వాళ్ల నాన్న సత్యనారాయణ హోమియో పతి డాక్టర్ గా మండలంలో ఎంతో పేరు ప్రత్యేకతలు తెచ్చుకున్నారు ఆయనకు చేదోడు వాదోడుగా ఉంటూ వైద్య వృత్తిలో తండ్రికి సాయంగా ఉండే రమణ ఆయన మరణానంతరం పూర్తిస్థాయిలో వైద్య వృత్తిని చేపట్టి మండలంలోని ప్రజల విశ్వాసాన్ని చొరగున్నారు.

రమణ మృదుస్వభావి వైద్యం అందించే విషయంలో విసుక్కోవడం సాకులు చెప్పడం అసలే ఉండవు అనే నానుడి ప్రజలలో నుండి వ్యక్తం అవుతుంది. పైసా లేకపోతే హాస్పటల్ గేటు కూడా తాకే పరిస్థితులు లేని ఈ రోజుల్లో డబ్బులు ఇవ్వకపోయినా ఇంటింటికి వెళ్లి వైద్యం అందించడం పి ఎం పి డాక్టర్ అయిన తెలగం శెట్టి వెంకటరమణ నాగేశ్వరరావు కి సాధ్యమని పలువురు ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణ మాట్లాడుతూ వైద్య వృత్తి అంటే దైవంతో సమానమని వైద్య వృత్తి సేవా దృక్పథంతో చేస్తే భారంగా కాకుండా బాధ్యతగా ఉంటుందని ఈ వైద్య వృత్తిలో నిబద్ధతతో పని చేస్తే కలిగే ఆనందం అంతా ఇంతా కాదన్నారు. వైద్యాన్ని వ్యాపారంగా కాకుండా సేవా దృక్పథంతో చేయడమే తనకు ఇష్టమని అదే నా తండ్రి సత్యనారాయణ నుంచి నేను నేర్చుకున్నాను అని పేర్కొన్నారు. నన్ను ఇంతలా ఆదరించిన సీతనపల్లి గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## వంగవీటి మోహన రంగా వర్ధంతిని జయప్రదం చేయండి



**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలో గురువారం బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ వర్ధంతి సంద ర్భంగా జగ్గయ్యపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో కోదాడ రోడ్డులో ఉన్న రంగా విగ్రహానికి నివాళు లర్పించే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొంటారని తెలిపారు. ఉదయం 8 గంటలకు మన నాయకులు సామినేని ఉదయభాను స్వగృహం నుండి ర్యాలీగా బయలుదేరడం జరుగుతుందని పార్టీ కార్యాలయం వారు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కావున ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరూ తప్పక హాజరు కావాలని జనసేన పార్టీ కార్యాలయం వారు తెలిపారు.

## రేపే జాబ్ మేళా

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కల్పన శాఖ డిఆర్డిఏ సీడ్ ఆఫ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అవనిగడ్డ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం గాను ఈనెల 27వ తారీకు శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి విక్టర్ బాబు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి నరేష్ కుమార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి ఉమారాణి బుధవారం సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో కూరాకు ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ హెల్త్ సర్వీసెస్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని అన్నారు. ఈ కంపెనీలో ఉద్యోగాలకు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి 18 నుండి 35 సంవత్సరాల లో ఉన్న యువతి యువకులు అర్హులని, ఎంపికైన వారికి 12 వేల నుండి 29 వేల రూపాయల వరకు పని అనుభవాన్ని బట్టి వేతనంతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ నెల 27న నిర్వహించబోయే జాబు మేళాకు హాజరైన అభ్యర్థులకు ఏపీ ఎస్ఎస్ బీసీ సంస్థ జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి పి నరేష్ కుమార్ తెలిపారు. మరిన్ని వివరాలకు 7995534572 కానీ 8790118349 కానీ సంప్రదించాలని అన్నారు.

## వాకాడ కెమికల్స్ వారి వివాహ వార్షికోత్సవ వేడుకలలో ఎస్.ఎస్.ఆర్. దంపతులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బుధవారం 20వ వివాహ వార్షికోత్సవం జరుపుకుంటున్న స్థానిక ప్రముఖులు వాకాడ కెమికల్స్ అధినేత వాకాడ రామ్ కుమార్, అరుణ దంపతుల వివాహ వార్షికోత్సవం శుభ కార్యక్రమంలో ఆధ్యాత్మిక సేవకులు పాత్రికేయులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు, జానకీ లక్ష్మీ దంపతులు పాల్గొని రామ కుమార్, అరుణ దంపతులను ఆశీర్వదించారు. బంధువులు స్నేహితుల మధ్య ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. నిజాపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయం ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్, తులసీ గోవర్ధని దంపతులు, శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయం అర్చకులు రాజేశ్వర్ స్వామి, ఎం. లక్ష్మీ నరసింహ మూర్తి, శేషు బాల దంపతులు, శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం చైర్మన్ కునిశెట్టి నంద కిషోర్, సూర్య నారాయణ, విష్ణు చక్రమ్మ, చీకట్ల సత్య ప్రసాద్, అన్నపూర్ణ దంపతులు వారిని ఆశీర్వదించారు.ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు మీకు మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుని కోరారు.ఈ సందర్భంగా శ్రీ అన్నవరం సత్యనారాయణ స్వామి వ్రతము నిర్వహించారు.





## ఏసు చూపిన మార్గమే మానవాళికి ఆదర్శనీయం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఏసుక్రీస్తు బోధించిన క్షమా సహనం మానవాళికి ఆదర్శనీయమని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం అన్నారు బుధవారం సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు వెంకట్రాం విచ్చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పర్వదినం క్రైస్తవ సోదరుల జీవితాలలో వెలుగు నింపాలని ఆశా భావం వ్యక్తం చేశారు. క్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి మార్గదర్శకాలు అని అన్నారు యేసుక్రీస్తు మార్గంలో ప్రయాణించే ప్రతి ఒక్కరి జీవితంలో ఈ క్రిస్మస్ కోటి కాంతులు నింపాలని వెంకటరామ్ అన్నారు. రెండో వార్డ్ లోని బేతేల్ క్రైస్తవ ప్రార్థనా మందిరంలో క్రిస్మస్ వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించగా వెంకట్రాం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంత కరుణామయుడు అయిన ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రముఖులు శీలం అశ్విని కుమార్, టిడిపి ఎస్సీ నాయకులు కంచర్ల ఆనంద్, పాస్టర్ బొండాడ పాల్ మేయర్, గుడివాక నరహరి, కోట సాయి కృష్ణ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## చీమలపాడు సిఎస్ఐ చర్చిలో క్రిస్టమస్ శుభాకాంక్షలు



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని చీమలపాడు సిఎస్ఐ చర్చిలో 20 కేజీలు, చీమలపాడు హరిజనవాడలో 10 కేజీల కేక్ ను టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల బీసీ సెల్ నాయకులు బెజవాడ శంకర్ అందించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ యేసు క్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ శాంతి మార్గాన్ని అనుసరించడమే క్రిస్మస్ పర్వదినం అన్నారు. ఏసుప్రభు జీవనం అందరికీ ఆదర్శప్రాయం అని కొనియాడారు. ఆయా చర్చిల్లో శంకర్ కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగా కిషోర్, పంబ గిరిబాబు, మేకల రామారావు సంఘ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన పండుగ క్రిస్టమస్



**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా పట్టణంలో, క్రిస్టియన్ పేటలో క్రిస్టియన్ సోదరులు ఏర్పాటు చేసిన పశువుల పాకలను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సందర్శించి కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రపంచంలో క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ అత్యంత పవిత్రమైన పండుగ క్రిస్టమస్ పండుగ అని,కరుణ, ప్రేమ, దాతృత్వం,త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు అని అన్నారు, మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారు అని తెలిపారు. అనంతరం తోట బజార్లో జనసేన పార్టీ నాయకులు సోమవరపు నాగమల్లేశ్వరరావు (అడితి బాబు) ఏర్పాటుచేసిన ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు పాకలపాటి డేవిడ్ రాజు, కొలగాని రాము, జనసేన నాయకులు ముత్యాల జార్జి, అల్లూరి భాస్కర రావు, చారుగుండ్ల కొండా, గోగిశెట్టి మహేశ్వరరావు, చిట్టిపోతుల సత్యనారాయణ, మాదాల వీరయ్య చౌదరి, నల్లపునేని వెంకట నారాయణ, ఆవాల భవానీ ప్రసాద్, సామినేని లక్ష్మి నారాయణ, రాంబాబు, చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ అంటే క్రీస్తుని ఆరాధించడం





**కృత్తివెన్ను డిసెంబర్ 25 మేజర్ న్యూస్ :** క్రిస్మస్ అంటే క్రీస్తుని ఆరాధించడం అని కొమల్లపూడి ప్యారిస్ పాస్టర్ రెవరెండ్ ఎం స్పర్జన్ కుమార్ తెలిపారు. బుధవారం క్రిస్మస్ సందర్భంగా మండల వ్యాప్తంగా క్రీస్తు జన్మదిన వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కృత్తివెన్ను ఇమ్మానియేల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో పాస్టర్ రెవరెండ్ డేనియల్ రాజ్ అధ్యక్షతన క్రిస్మస్ వేడుకలను అత్యంత ఘనంగా జరుపుకున్నారు. మన్నా చర్చ్ గుడి దిబ్బ గ్రామంలో పాస్టర్ రెవరెండ్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. అభిశక్తుని మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో పాస్టర్ ఆర్ ఇర్మియ అధ్యక్షతన దోమనగుంది గ్రామంలో అత్యంత వైభవంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. శృంగార చర్చి పడతడిక పాస్టర్ గాబ్రియల్ ఆధ్వర్యంలో గ్రాండ్‌గా క్రిస్మస్ వేడుకలను జరిపించారు. లక్ష్మీపురం ఆర్.సి.యం ఫాదర్ కిషోర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ ప్రార్థనలు నిర్వహించారు. చిన్న గొల్లపాలెం హెర్మోను మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో పాస్టర్ యోహాను అధ్యక్షతన క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాలలో క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రార్థనా మందిరాల వద్ద చిన్నారుల నృత్యాలు స్కిట్లు విశ్వాసులను ఎంతగానో అలరించాయి. సుమధుర సంగీతాలు దైవ సందేశాలు అందించి క్రీస్తు జనన విధమును ప్రజలకు వివరించారు. క్రైస్తవ సోదరులే కాకుండా అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలలో కార్యాలయాలలో ముందుగానే క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం విశేషం. అన్ని పార్టీల నాయకులు క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రార్థన మందిరాలను అందంగా అలంకరించి ప్రేమా విందులను నిర్వహించారు. మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని సందడి వాతావరం నెలకుంది. కృత్తివెన్ను జడ్పిటిసి మైల రత్నకుమారి ఎటి పవర్ గ్రామంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలలో విశ్వాసులు సంఘ పెద్దలు పాస్టర్లు పాల్గొన్నారు.













# క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి గుప్తా సెంటర్ వద్ద క్రైస్తవ సోదరులు మేడికొండూరు మధుకర్, గంద్రపు సీనయ్యా, చుక్క జయంత్, అజయ్ తదితరులు, ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు దైవజనులు ప్రత్యేక ప్రార్ధనలు చేసి మంత్రివర్యులు కొల్లు రవీంద్రకు ఆశీర్వాదం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ క్రైస్తవ మతంలో ప్రధానమైన పండుగ క్రిస్టమస్ అని ఏసుక్రీస్తు పుట్టిన పవిత్రమైన రోజును క్రిస్టమస్ పండుగగా భక్తిశ్రద్ధలతో క్రైస్తవ సోదర సోదరీమణులు జరుపుకుంటారని అన్నారు. ఈ పండుగ పర్వదినాన చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని తెలిపారు. శాంతి, దయ, ప్రేమ, సహనం, కరుణతో ఆ మహనీయుడు కరుణామయుడుగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మానవాళికి ఆరాధ్యుడు అయ్యారని క్రీస్తు జననంతోనే క్రీస్తుశకం, క్రీస్తు పూర్వం ఆవిర్భవించాయని క్రిస్టమస్ సందర్భంగా ప్రజలందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం క్రైస్తవ సోదరులు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వంపుగడవల చౌదరి, జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షులు గడ్డంరాజు, తెలుగుదేశంపార్టీ నాయకులు చిట్టూరి యువరాజ్, బాషా, కార్పొరేటర్ దేవరపల్లి అనిత,గుమ్మడి విద్యాసాగర్,వసంత కుమారి కూటమి నాయకులు క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు వెలుగే మహాసభల లక్ష్యం

**విజయవాడలో ప్రపంచ తెలుగు రచయితల ఆరో మహాసభలు**

**ఈ నెల 28, 29 తేదీల్లో నిర్వహణ**

**యువతకు అధిక ప్రాధాన్యం**

**అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తెలుగు భాషకు వెలుగులు అద్దడమే లక్ష్యంగా ప్రపంచ తెలుగు రచయితల 6వ మహాసభలను నిర్వహించ తలపెట్టినట్టు మాజీ ఉప సభాపతి, ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. విజయవాడలోని కాకరపర్తి భావన్నారాయణ (కేబీఎన్) కళాశాల కేంద్రంగా ఈ నెల 28, 29 తేదీల్లో ఆరో మహాసభలను నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఏ మాతృభాష అయినా మృత భాష కాకుండా ఉండాలంటే నేటి తరంపైనే ఆధారపడి ఉందన్నారు. అందుకే యువతకు ఈ సభల్లో అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పర్యావరణ పరిరక్షణ కూడా చాలా కీలకమనే అంశాన్ని సభల ద్వారా ముందుకు తీసుకెళ్తామన్నారు. రెండు రోజులు జరిగే మహాసభల సభా ప్రాంగణానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు, కార్యక్రమాలు జరిగే ప్రధాన వేదికకు 'ఈనాడు' సంస్థల అధినేత దివంగత రామోజీరావు పేరు పెడుతున్నట్లు బుద్ధప్రసాద్ తెలిపారు, తెలుగు రాష్ట్రం, భాష కోసం జీవితాంతం కృషి చేసిన ఈ ఇద్దరు మహనీయులను స్మరించుకునేందుకు ఇదో గొప్ప అవకాశమన్నారు. ప్రపంచ తెలుగు రచయితల సంఘం, కృష్ణా జిల్లా రచయితల సంఘం, కె.బి.ఎన్. కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరో మహాసభలను డిసెంబర్ 28న సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ ప్రారంభిస్తారని బుద్ధ ప్రసాద్ తెలిపారు. ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఉపసభాపతి కనుమూరు రఘు రామ కృష్ణరాజు, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే సుజనా చౌదరి, మార్గదర్శి మేనేజింగ్ డైరెక్టర్ శైలజా కిరణ్ తదితర ప్రముఖులు ప్రారంభోత్సవానికి హాజర వుతున్నట్లు వెల్లడించారు. తెలుగు భాష, సాహిత్యాలను ఆధునికీకరించే లక్ష్యంతో ఈ మహాసభలు నిర్వహిం చనున్నామన్నారు. ఈ సందర్భంగా 'మార్పు' పేరుతో 500 పుటల ప్రత్యేక ప్రచురణను వెలువరించనున్నట్లు చెప్పారు. మహాసభల్లో భాగంగా రామోజీరావు ప్రధాన వేదికతో పాటు మరో రెండు వేదికలపై తెలుగు వెలుగుల సభలు, శాస్త్ర సాంకేతిక సదస్సు పత్రికా సంపాదకులు– సీనియర్ పాత్రికేయుల సదస్సు, ప్రసార రంగాల సదస్సు మహిళా సదస్సు, సాంస్కృతిక రంగ సదస్సు, రాజకీయ ప్రతినిధుల సదస్సు, సాహితీ సంస్థలు, ఇతర రాష్ట్రాల ప్రతినిధుల సదస్సు, యువ కవులతో సమ్మే ళనం, శత జయంతి కార్యక్రమాలు జరుగుతాయని బుద్ధప్రసాద్ ప్రకటించారు.

తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల్లో స్థిరపడిన రచయితలు, కవులు, మాతృ భాషాభిమానులు పెద్దఎత్తున మహాసభల్లో పాల్గొంటారన్నారు. ఇప్పటి వరకు 1200 మంది ప్రతినిధులు, 300 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారని, 100 మందికి పైగా అతిథులు పాల్గొంటున్నారని వెల్లడించారు. ప్రపంచ తెలుగు రచయితల మహాసభల అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.వి.పూర్ణచందు, ఎస్ కేపీవీవీ హిందూ హైస్కూల్స్ కమిటీ పరిపాలన అధికారి (ఏవో) డాక్టర్ వంగల నారాయణరావు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

## కాపు ప్రతినిధుల సభకు ఎమ్మెల్యే మండలికి ఆహ్వానం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కాప్స్ రాక్స్ కృష్ణాజిల్లా అడ్మిన్స్ టీమ్స్ ప్రతినిధులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్‌ను కలిశారు. ఈనెల 29వ తేదీ ఆదివారం విజయవాడలో జరగబోయే కాపు ప్రతినిధుల సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట రామ్ లను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మండల టిడిపి, జనసేన పార్టీల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, గుడివాక శేషుబాబు, జనసేన నాయకులు బచ్చు శ్రీహరి కాప్స్ రాక్స్ కృష్ణాజిల్లా అడ్మిన్ టీమ్స్ సభ్యులు పాలంకి రామారావు, పత్తి మహేష్, అవనిగడ్డ మండల కాప్స్ రాక్స్ అడ్మిన్స్ పరచూరి సురేష్, అద్దంకి ధనుంజయలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గొప్ప నాయకులను స్ఫూర్తిగా తీసుకోవాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం విజయవాడ సిరి సోషల్ సర్వీస్ సొసైటీ సంయు క్త ఆధ్వర్యంలో గుడ్ గవర్నెన్స్ డే సందర్భంగా మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజపేయి జయంతిని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 23 మొదలు 25వ తారీకు వరకు పలు కార్యక్రమాలు నిర్వహించారు. బుధవా రం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ గుడిసేవ విష్ణు ప్రసాద్, వంగర శేష గిరిరావు మాట్లాడుతూ దేశ గొప్ప నాయకులను స్మరించుకోవడం చాలా ముఖ్యమని అందులో అటల్ బీహార్ వాజపేయి ముందు వరుసలో ఉంటారని ఆయన మన మాజీ ప్రధానిగా ఎన్నో సేవలు దేశానికి అందించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే గోవర్ధన సిరి సోషల్ సర్వీస్ సొసైటీ వి.బాల కోటేశ్వరి, పలువురు అతిథులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు అందచేశారు.



## శ్రీ గరుడ ఆళ్వార్ దివ్య ప్రతిష్ఠ

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక గీతా మందిరంలో శ్రీ గరుడ ఆళ్వార్ దివ్య ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఆగమ శాస్త్ర పండితులు పరాంకుశం కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్త పోతన ప్రకాష్ – హేమ దంపతులు విశిష్ట అతిథులుగా విచ్చేశారు. జనసేన నాయకులు కొట్టె విజయ్ – నాగ కృష్ణప్రియ ఆలయానికి క్షేత్ర పాలక గరుడ ఆళ్వార్ దివ్య విగ్రహాన్ని, పూర్ణ కుంభాన్ని బహుకరించగా, ఆళ్వార్ దివ్య విగ్రహాన్ని ప్రత్యేక పూజలు, హోమాది క్రతువులతో ప్రతిష్ఠ చేశారు. వేద పండితులు నూతన ధ్వజ దండ విమాన గోపురాలు, దేవతామూర్తుల సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విష్వక్సేన పూజ, అగ్ని ప్రతిష్టాపన, గరుడ ఆళ్వార్ వారికి పంచగవ్య క్షీర జల స్నపన, కుంభ పూజ, వాస్తు శుద్ధి, శ్రీ సుదర్శన ఆరాధన, మహా మూల మంత్ర హోమం నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం మహా పూర్ణాహుతి జరుగగా యజమాన దంపతులకు వేద ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి దేవి, ప్రముఖులు మత్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్న ప్రసాదం వితరణ జరుగగా వేలాది భక్తులు స్వీకరించారు. కార్యక్రమాన్ని కమిటీ అధ్యక్షులు తుంగల అంకారావు హరిబాబు పర్యవేక్షించారు.

## "రెంట్ ఫర్ సేల్ మూవీ" ప్రమోషన్‌లో నిర్మాత భిక్షపతి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర రజక సంఘం చైర్మన్ ముప్పు భిక్షపతి నిర్మాతగా తెరకెక్కుతున్న రెంట్ ఫర్ సేల్ అనే చిత్రం మూవీ ప్రమోషన్ కార్యక్రమం హైదరాబాద్ నగరంలోని బంజారా హిల్స్ లోని ప్రసాద్ ల్యాబ్ లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్ర నిర్మాత ముప్పు భిక్షపతి పాల్గొన్నారు. గురువు ఎం. వి. చౌదరి కూడా పాల్గొన్నారు. ఈ చిత్రం విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు.

## పదిమందికి జీవనోపాధి కల్పించాలి

**మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు**



**కంచికచర్ల డిసెంబర్ 25 మేజర్ న్యూస్ :** క్యాపిటల్ స్థానికంగా హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అభివృద్ధి చెంది పదిమందికి జీవనోపది కల్పించే దిశగా ముందుకు సాగాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆకాంక్షించారు. బుధవారం స్థానిక బస్టాండ్ ఎదురు రోడ్లో క్యాపిటల్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయం ప్రారంభోత్సవానికి కోగంటి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంస్థ అభివృద్ధి చెంది పలు కుటుంబాలకు ఆసరాగా నిలవాలని కోరారు. అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అనే నానుడితో ప్రతి ఒక్కరూ మసులుకోవాలని కోగంటి అభివర్ణించారు. ముందుగా పూజా కార్యక్రమం నిర్వహించి కొబ్బరికాయ కొట్టారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు నన్నపనేని సీతారామరాజు, నన్నపనేని బాబు, అన్నదాత రామకృష్ణ,దివ్వెల కోటి తదితరులు పాల్గొన్నారు.

## పేర్నిని పరామర్శించిన ఉల్లి కృష్ణ



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి పంచాయతీ కార్యదర్శి పేర్ని మాధవేంద్ర రావును ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ కృష్ణా జిల్లా ప్రెసిడెంట్ ఉల్లి కృష్ణ బుధవారం పరామర్శించారు. మాధవేంద్రరావు మాతృమూర్తి భోగేశ్వరమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న యూనియన్ నాయకులు బుధవారం చల్లపల్లిలోని ఆమె స్వగృహానికి వచ్చి మాదవేంద్రరావు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. భోగేశ్వరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా కార్యదర్శి ఏ వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ హేమ ప్రకాష్, చల్లపల్లి అధ్యక్షులు తోట సుధాకర్లు పాల్గొన్నారు.

## ఘనంగా పులిపాటి వారి నిశ్చయ తాంబూలాలు



**నందిగామ, డిసెంబర్ 25, మేజర్ న్యూస్:** ప్రముఖ వ్యాపారవేత్త, సేవా తత్పరుడు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పులిపాటి కోటి కుమార్తె నిశ్చితార్థం నందిగామ పట్టణంలోని వెంకటేశ్వర ఏసీ కళ్యాణమండపం నందు ఘనంగా నిర్వహించారు. పట్టణ ప్రముఖులు , బంధుమిత్రులు తదితరులు పాల్గొని "కాబోయే నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వేదిక, పరిసర ప్రాంతాలలో తెలుగు తనం ఉట్టిపడేలా సాంప్రదాయంగా ఏర్పాట్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ ఏచూరి రాము, ఆర్యవైశ్య సంఘం నాయకులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్య సమాచారం తెలిపిన వారికి పారితోషకం ఇవ్వబడును



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక మూడో వార్డులోని లంకమ్మ మాన్యం ప్రాంతానికి చెందిన మూడు సంవత్సరాల ఆవుల దివ్య ఈనెల 14వ తేదీ శనివారం మధ్యాహ్నం లంకమ్మమాన్యం వంతెన వద్ద కాలువ ప్రక్కన ఆడుకుంటూ కనిపించకుండా పోయినది. ఈ పాప సమాచారం తెలిపిన వారికి పారితోషకం ఇవ్వబడుతుందని అవనిగడ్డ సీఐ యువకుమార్ బుధవారం విలేకరులకు తెలిపారు. పాప ఎరుపు రంగు కట్టు బనియన్, బిస్కెట్ కలర్ డ్రాయర్, గుండ్రని ముఖం కలిగి ఉంటుందని ఆచూకి తెలిసిన వారు అవనిగడ్డ ఎస్సై ఫోన్ నెంబర్ 9440796467 కు గాని 94407 96 466 గాని తెలియజేయాలని అన్నారు.

## ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని చీమలపాడు గ్రామ కల్వరి సీయోను ప్రార్ధన మందిరంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ కొచ్చర్ల విజయరావు మాట్లాడుతూ సమస్త మానవాళికి శాంతి, ప్రేమ, సేవ తత్వాలను నేర్పిన శాంతి మూర్తి యేసు ప్రభువు అన్నారు. ఏసుప్రభు ఎంచుకున్న సన్మార్గంలో అందరూ నడవాలని ఇతరుల పట్ల ప్రేమ, శాంతి, సహనం, సేవ వంటి గొప్ప లక్షణాలు కలిగి ఉండాలన్నారు. శాంతి దూత ఇచ్చిన సందేశం మన అందరికీ ఆదర్శం కావాలన్నారు. తెల్లవారుజామున నుంచి ప్రార్ధన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో కేకులు పంపిణీ చేశారు.

## కంచికచర్ల మండల తెలుగుదేశం కార్యాలయంలో




**కంచికచర్ల డిసెంబర్ 25 మేజర్ న్యూస్:** ప్రేమ,క్షమాగుణం,సహనం, కరుణ,దాతృత్వం,త్యాగం ఇవన్నీ మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు అభివర్ణించారు. క్రిస్మస్ సందర్భంగా బుధవారం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోగంటి బాబు మాట్లాడుతూ యేసు క్రీస్తు బోధనలు మనుషులందరినీ సన్మార్గంలో నడిపిస్తున్నాయని అన్నారు. ముందుగా క్రిస్మస్ కేకు కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 18 క్రిస్మస్ పండుగ సందర్బంగా కేకుల పంపిణీ



**పామర్రు డిసెంబర్ 25 మేజర్ న్యూస్ :** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని తోట్లవల్లూరు మండలం పెనమకూరు గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాం సౌజన్యంతో గ్రామంలోని చర్చిలలో క్రిస్మస్ కేకులను అందజేశారు. అలాగే గ్రామంలో కేకులు కట్ చేసి గ్రామ ప్రజలకు పంపిణీ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరీదు పరుశురాం, ఈడే వాసు బాబు, గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు మరీదు మధుసూదనరావులతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు ఐవీఎం సురేష్ ఆధ్వర్యంలో వస్త్రదానం



చల్లపల్లి మేజర్ న్యూస్ : ఏసుప్రభువు దీనులకై ఉధ్భవించిన దేవుడు అని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ అన్నారు. బుధవారం చల్లపల్లి మండలం పురిటిగడ్డలోని గోల్డెన్ క్యాండిల్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. డాక్టర్ సురేష్ ముఖ్య అతిధిగా విచ్చేసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఐవీఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 90 మంది నిరుపేదలకు డాక్టర్ సురేష్ – రోజా దంపతులు నూతన వస్త్రాలు అందచేశారు. కార్యక్రమంలో వేములపల్లి విజయ, సోఫీ, పాస్టర్ బసవరావు పాల్గొన్నారు.

# కరుణామయుడు చూపించిన మార్గం నేటి సమాజానికి అవసరం



**ఏసుప్రభు ప్రవచనాలు మంచి సమాజానికి మార్గదర్శనం**

**ఏసుప్రభు ఆచరించిన త్యాగమార్గాన్ని ఆదర్శంగా తీసుకుందాం**

**క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ఏసు ప్రభు బైబిల్ గ్రంథం ద్వారా మానవాళికి అందించిన ప్రవచనాలు మంచి మార్గాన్ని, అద్భుతమైన జీవితాన్ని గడిపేందుకు, శాంతియుత సమాజ స్థాపనకు దోహదపడతాయని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గవర్నర్ పేటలోని సెయింట్ పాల్స్ బాసిలికా సిఎస్ఐ చర్చిలో మంగళవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రైస్తవ సహోదరులను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. మనిషికి మనిషికి అంతరం పెరిగిపోతున్న ఈ తరుణంలో ప్రేమ, సహనం, ఓర్పు, ఏసు ప్రవచనాలతోపాటు కరుణామయుడు చూపించిన మార్గం నేటి సమాజానికి అవసరమన్నారు. తన సిలువకు కారణమైన వారిని, పాపులను సైతం క్షమించగలిగిన ఉదాత్తమైన హృదయం కలిగిన ఏసుక్రీస్తును ఆరాధించడమే కాకుండా ఆయన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. తనను తాను తగ్గించుకున్న వాడు దేవుడి మనసులో హెచ్చింపబడుతారని, నిన్ను వలె నీ పొరుగు వారిని సైతం ప్రేమించాలి అన్న ఏసుప్రభు పేర్కొన్న వ్యాఖ్యలను ఈ సందర్భంగా లక్ష్మీశ చదివి వినిపించారు. ప్రజలంతా అన్నదమ్ముల వలె కలిసి మెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. క్రైస్తవుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను సక్రమంగా వినియోగించుకుని విద్య, ఉపాధి రంగాలలో క్రైస్తవులు అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. క్రైస్తవ మతంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం సేవా మార్గమన్నారు. జిల్లాలోని ఎంతోమంది క్రైస్తవ ప్రార్థన మందిరాల నిర్వాహకులు విద్యా రంగానికి ఎంతో సేవ చేస్తున్నారని అభినందించారు. ప్రధానంగా అట్టడుగు వర్గాల వారికి వివిధ రూపాల్లో సహాయం అందిస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా చర్చిల అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తోందన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు పొందిన క్రైస్తవ ప్రార్థన మందిరాల నిర్వాహకులు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని పొందాలన్నారు. కర్ణాటక రాష్ట్ర ఐఏఎస్ అధికారి, మౌలిక సదుపాయాల అభివృద్ధి శాఖ (కర్ణాటక) అదనపు కార్యదర్శి కొర్లపాటి హెప్సీబా రాణి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం చేపట్టిన ప్రభుత్వం క్రైస్తవ సహోదరుల అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలు స్ఫూర్తిదాయకమన్నారు. ఇటువంటి మంచి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే క్రైస్తవులు తమ తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కరించుకునేందుకు మత పెద్దలు ముందుకు రావాలన్నారు. ప్రధానంగా విద్య, వైద్య రంగాల సేవలను ప్రతి పేదవాడికి అందించేందుకు చర్చిల నిర్వాహకులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ వేడుకల్లో సి.ఎస్.ఐ కృష్ణా–గోదావరి డయోసిస్ బిషప్ టి. జార్జ్ కార్నెలియస్, చర్చి పాస్టర్లు టి. డానియల్ దిలీప్, రెవరెండ్ జి. వాగ్దాన బాబు, కె. రోనాల్డ్, చర్చి కార్యదర్శి ఎం. ఏలియా, కోశాధికారి పి. అగస్టీన్ తదితరులతో పాటు వేలాది మంది క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ వేడుకల్లో వైసీపీ సమన్వయకర్త తన్నీరు

**జగ్గయ్యపేట,డిశంబర్ 25, మేజర్ న్యూస్ :** మండలంలో జయంతిపురం గ్రామంలో ఆమోద ఇండస్ట్రీ అధినేత యు కొండలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో, ప్రత్యేకమైన ప్రార్థనలో నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రైస్తవ విశ్వాసులు అందరు క్రిస్మస్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు, క్రీస్తు దేవుడు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని పేర్కొన్నారు, ఏసు క్రీస్తు తన రాజ్య స్థాపన కోసం నీతి న్యాయ స్థాపన కోసం దేవుడిగా ఉండి మానవ రూపము ధరించి రెండు వేల సంవత్సరాల క్రితం ఈ భూమి మీదకి నిరుపేదగా జన్మించాడు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫిరోజ్ ఖాన్, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు చౌడవరపు జగదీష్, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరు రవి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఎస్టి సెల్ నాయకులు బద్దు నాయక్, రాష్ట్ర మైనింగ్ మాజీ డైరెక్టర్ బత్తుల రామారావు, బలుసుపాడు సర్పంచ్ సూరిబాబు, గోగుల వెంకయ్య, గంగొల్లి వినోద్, వివిధ అనుబంధ విభాగాల పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన క్రిస్మస్ సంబరాలు



**మొవ్వ (డిసెంబర్ 25) మేజర్ న్యూస్:** లోక రక్షకుడు ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు క్రిస్మస్ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో గల ప్రార్ధన మందిరాల్లో క్రిస్మస్ సంబరాలు అంబరాన్నంటాయి. మండల కేంద్రమైన మొవ్వ యేసే జవాబు ప్రార్థనా మందిరంలో పాస్టర్ వి పరిశుద్ధ రాజు శాంతి సహనం ఉద్బోధించిన మహనీయులు ఏసుక్రీస్తు అని అన్నారు. ఈ క్రిస్మస్ పర్వదినాన్ని ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవ సోదరులు అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారన్నారు. అలాగే అలాగే పెదపూడి బేతేలు చర్చిలో పాస్టర్ ఇమ్మానుయేలు క్రీస్తు మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని పిలుపునిచ్చారు. అలాగే మండల పరిధిలోని నిడుమోలు, కాజా, బట్ల పెనుమర్రు, కూచిపూడి, పెడసనగల్లు, కోసూరు, మొవ్వ గ్రామాల్లో గల మందిరాల్లో ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు.



## నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించండి

**ఘంటసాల, మేజర్ న్యూస్:** నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించాలని పాపుల జీవితాల్లో వెలుగు నింపడానికే యేసుక్రీస్తు లోకంలో జన్మించారని దైవజనురాలు కావూరి దేవమణి ధనరాజు అన్నారు. ఘంటసాల గ్రామంలోని గిల్గాలు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు దైవజనురాలు కావూరి దేవమణి ధనరాజు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గిల్గాలు చర్చిల్లో పాస్టర్లు కె.దానియేలు రాజు, నవీన్ బాబు, ప్రేమ్ చంద్, డాని క్రిస్మస్ సందేశం అందించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం దైవజనులు, గ్రామ సర్పంచ్ బి. వెంకటేశ్వ రమ్మలు క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఒకరికి ఒకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ముందుగా విశ్వాసులు ఆలపించిన క్రిస్మస్, క్రైస్తవ ఆధ్యాత్మిక గీతాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. అలాగే తాడేపల్లి గిల్గా లు చర్చిలో కె.సతీష్ పాల్, తెలుగురావుపాలెం హోసన్నా మందిర్లో పాస్టర్ కె.దైవ ప్రకాష్ బాబు క్రిస్మస్ సందేశాలు అందించారు. ఈ కార్యక్రమంలో జి.చంటి బాబు, సురేష్, కె.రంగారావు, ప్రసాద్, మేరిమ్మ, రాణిమ్మ, జమున, రమ్య, సుకీర్తి, విశ్వాసులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి మెండుగా యేసు ఆశీస్సులు



**జగ్గయ్యపేట, డిసెంబర్ 25,మేజర్ న్యూస్ :** మండలంలో షేర్ మహమ్మద్ పేట గ్రామం సాయిబాబా గుడి క్రాస్ రోడ్ సమీపంలో క్రిస్మస్ పర్వదినం ను పురస్కరించుకొని గెలీలియో బాపిస్ట్ మినిస్ట్రీస్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) హాజరయి ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రిస్మస్ కేకు ను కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలోని చాలా దేశాలలో అత్యంత వైభవంగా జరుపుకునే అతి పెద్ద పండుగ క్రిస్మస్ అని,ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు దీన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారని, జీసస్ జన్మించి నేటికి రెండు వేల ఏళ్లు దాటినా కరుణామయుడుగా, దయామయు డుగా ఆయన క్రైస్తవుల ఆరాధనలను అందుకుంటున్నాడు. ప్రపంచ వ్యాప్తం గా ఉన్న క్రైవస్తవులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ క్రిస్మస్ అని,ఆ యేసు ప్రభువు ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ ఉండాలని,ముఖ్యమంత్రి నా రా చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి కూడా ఆ ప్రభువు ఆశీస్సులు ఉండా లని కోరుకుంటున్నట్లు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షేర్ మహమ్మద్ పేట గ్రామ నాయకులు, కార్యకర్తలు,, క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సీఎం సహాయనిధి ఎంతో తోడ్పాటు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** 15 సంవత్సరాల వయస్సు గల చందనపు అభిలాషిత గత కొంత కాలం నుండి లివర్ వ్యాధితో ఇబ్బందులతో బాధపడుతుంటే పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పగా సదరు విషయాన్ని మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి,14 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, అడపా రత్నాకర్ తీసుకువెళ్లిన వెంటనే మంత్రి కొల్లు రవీంద్ర వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం అప్లై చేయించగా వెంటనే 2 లక్షల 45 వేల 516 రూపాయల సొమ్మును ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే శాంక్షన్ చేయగా బుధవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ చేతుల మీదగా అభిలాషిత ఆ పాప తల్లిదండ్రులకు చెక్కును అందజేశారు, ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో చేయూతనిస్తుందని, వైద్య ఖర్చుల కోసం ఇబ్బంది పడే నిరుపేద కుటుంబాలకు అండగా ఉండటమే మంత్రి కొల్లు రవీంద్ర లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో 14 డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, అడపా రత్నాకర్, 14 డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, షేక్ మద హర్, 14 డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రీరామ దుర్గాప్రసాద్, చిట్టి నాయుడు, 11వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, చిన్నం శివ నాగేశ్వరరావు, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి కార్యకర్తలే బలం

## తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు తులసిరావు



**కృత్తివెన్ను డిసెంబర్ 25 మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కి కార్యకర్తలే అండాదండా అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఒడుగు తులసిరావు అన్నారు. బుధవారం మాట్లాం పంచాయతీ పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సర్పంచ్ తిరుమని పాండురంగారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరావు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండలంలో విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని. గ్రామంలో కన్వీనర్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశానుసారం సభ్యత్వ నమోదు వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బర్రె పార్థసారథి తిరుమని శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ కార్యకర్తకి ఘన నివాళులు అర్పించిన నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు

**వత్సవాయి,డిశంబర్ 25,మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చెందిన కార్యకర్త పూర్ణకంత సాయి ప్రమాదవశాత్తూ మరణించారన్న విషయాన్ని తెలుసుకొని బుధవారం వారి స్వగృహానికి వెళ్ళి పూలమాలవేసి నివాళులర్పించిన నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి తిరుపతిరావు, మక్కపేట మాజీ సొసైటీ అధ్యక్షులు కనగాల రమేష్, జిల్లా కార్యదర్శి నాగబాబు, రూపల నాయక్, హుస్సేన్, వైస్ ఎంపీపీ కొలికపోగు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ మిట్టకోలు నరేష్, వార్డ్ నెంబర్ కొలుసు రాంబాబు, మాజీ వార్డ్ నెంబర్ రాయల పుల్లయ్య, దబ్బాకుపల్లి సర్పంచ్ నగేష్, మైనార్టీ నాయకులు షేక్ బాజీ, మాజీ సర్పంచ్ కుక్కల శ్రీధర్, వడ్డమూడి రాజేష్, కుక్కల భూషణ్, నెల్లూరి నారాయణ, తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ కార్యకర్తలను పరామర్శించిన తన్నీరు నాగేశ్వరరావు

**వత్సవాయి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చెందిన కొలికపోగు వసంతరావు ఇటీవలే హాస్పటల్లో చికిత్స పొందుతూ ఇంటికి వచ్చారన్న విషయాన్ని తెలుసుకొని వారి ఆరోగ్యం యోగక్షేమాల గురించి తెలుసుకొని ఏసుపోగు కృష్ణయ్య ఇటీవల కాలంలో గుండె సమస్యతో హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటికి వచ్చి అన్న విషయాన్ని తెలుసుకొని వారిని నియోజకవర్గ సమన్వయ కర్త తన్నీరు నాగేశ్వరరావు పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి –తిరుపతిరావు, మక్కపేట మాజీ సొసైటీ అధ్యక్షులు కనగాల రమేష్, హుస్సేన్, జిల్లా కార్యదర్శి నాగబాబు, రూపల నాయక్, వైస్ ఎంపీపీ కొలికపోగు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ మిట్టకోలు నరేష్, వార్డ్ నెంబర్ కొలుసు రాంబాబు, మాజీ వార్డ్ నెంబర్ రాయల పుల్లయ్య, దబ్బాకుపల్లి సర్పంచ్ నగేష్, మైనార్టీ నాయకులు షేక్ బాజీ, మాజీ సర్పంచ్ కుక్కల శ్రీధర్, వడ్డమూడి రాజేష్, కుక్కల భూషణ్, నెల్లూరి నారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సమాచార శాఖ మాజీ కమీషనర్‌పై ఏసీబీ దర్యాప్తు పై హర్షం





**మచిలీపట్టణం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సమాచార పౌర సంబంధాల మాజీ కమిషనర్ తుమ్మా విజయకుమార్ రెడ్డి తన పదవికాలంలో చేసిన అధికార దుర్వినియోగం, నిధులు అడ్డగోలుగా వినియోగించటం, పై ప్రభుత్వం ఏసీబీ దర్యాప్తు ఆదేశించడంపై ఏపీజేయు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఏపీజేయు ప్రధాన కార్యదర్శి చాలాది పూర్ణచంద్రరావు, వాసుదేవ నాయుడు మాట్లాడుతూ అడ్డదారిలో ఏక పక్షంగా న 150 మందికి పైగా వివిధ హోదాల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించి, ఒకే మీడియాకి వందల కోట్ల ప్రభుత్వ ధనాన్ని దోచిపెట్టటం లాంటి విషయాలపై కూటమి ప్రభుత్వం కోరిన మేరకు ఏసీబీ కు ఆదేశాలు ఇవ్వడం జర్నలిజాని కాపాడటమేనన్నారు. డి. జి గుంటూరు ఏసీబీ ఏ ఎస్ పి మహేంద్ర ని దర్యాప్తుకు నియమించటం,ఆమేరకు ఏ సీ బి చట్టం 17 ఏ క్రింద అవినీతి,, పలు అవకతవకలకు పాల్పడినందుకు తుమ్మా విజయకుమార్ రెడ్డి పై కేసు నమోదు చేయటం జరిగిందని దీని పై పలువురు జర్నలిస్టులు సంతోషం వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఫర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్స్ మీడియా (ఏపీజేయు ) అధ్యక్షుడు జాలే వానందేవనాయుడు, ప్రధానకార్యదర్శి, ఆల్ ఇండియా న్యూస్పేపర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏఐఎన్ఈఎఫ్) జాతీయ ఉపాధ్యక్షులు చలాది పూర్ణచంద్ర రావు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రములో అనేక కష్టనష్టాలకోర్చి పత్రికలు ప్రచురిస్తున్నా వాటికి కనీసం సంవత్సరంలో 10 వేల ప్రకటన ఇవ్వకుండా నిధులు దుర్వినియోగం చేయటం విడ్డూరం అన్నారు. ఈ దోపిడీపై కూడా ఏసీబి లోతుగా దర్యాప్తు జరిగేలా ఆదేశించాలని వారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి విజ్ఞప్తి చేస్తామన్నారు.జర్నలిస్ట్ లకు మేలుజరిగేలా జివో రూపొందించాలని వాసుదేవ నాయుడు పూర్ణచంద్ర రావులు ఆ ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.ఫిబ్రవరిలో జరిగే 35వ యూనియన్ వార్షికోత్సవానికి గౌరవ అధ్యక్షులుగా ఉన్న అవనిగడ్డ శాసనసభ్యులు మండల బుద్ధ ప్రసాద్ నేతృత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆహ్వానించి జర్నలిస్టుల పరిరక్షణకు ఉద్యమిస్తామన్నారు.



## విద్యుత్ చార్జీల పెంపు పై పోరుబాట పోస్టర్ల ఆవిష్కరణ

**పామర్రు డిసెంబర్ 25 మేజర్ న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు పామర్రు నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ నెల 27వ తేదీన జరిగే "కరెంట్ చార్జీలు బాదుడుపై వైయస్ఆర్ సీపీ పోరుబాట" పోస్టర్ ను ఆవిష్కరించారు. మాజీ శాసనసభ్యులు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ ఆదేశాలతో పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు ఆరేపల్లి శ్రీనివాసరావు, త్రినాధ రెడ్డి లతోపాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ లీడర్స్ ఫౌండేషన్ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా కబడ్డీ పోటీలు

నందిగామ, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ : ఫ్యూచర్ లీడర్స్ ఫౌండేషన్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా నందిగామలో డిసెంబర్ 27, 28 తారీకులలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలియజేశారు. డిసెంబర్ 27 తారీఖున హైస్కూల్ బాలికలకు, మహిళలకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు, డిసెంబర్ 28వ తేదీన హైస్కూల్, కళాశాల బాలురకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు, డిసెంబర్ 29 ఆదివారం ఉదయం బాల బాలికలకు వక్తృత్వ పోటీలు, మహిళలకు డాన్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్కరు పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించాలని వారు కోరారు. 2025 జనవరి 5వ తేదీన ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు జరగబోయే ద్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో విజేతలకు బహుమతులు అందజేస్తారు. ఈ సందర్భంగా సమాజంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు చేస్తున్న వారికి ద లీడర్ అవార్డు ప్రధానోత్సవం జరుగుతుందని ఆయన తెలియజేశారు. మరిన్ని వివరాలకు 6304388766 నంబర్లో సంప్రదించాలని వారు కోరారు.

## ఆపదలో ఉన్నవారికి ఆపద్భందువుని సీఎం సహాయ నిధి



**గన్నవరం, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు, శాసన సభ విప్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బుధవారం విజయవాడలోని తన క్యాంప్ కార్యాలయంలో గన్నవరం నియోజకర్గంలో వివిధ ఆరోగ్య కారణాలతో బాధపడుతూ వైద్యం చేయించుకుంటున్న మానికొండ గ్రామానికి చెందిన బెజవాడ కృష్ణారావుకు రూ. 60,000, విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామానికి చెందిన మాణిక్యం కు రూ. 2,25,000 ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన లోక్ ఎల్ ఓ సి చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు. ఆపదలో ఉన్న ఎన్నో కుటుంబాలను సీఎం సహాయ నిధి ఆపద్భందువునిగా అదుకుంటుందని ఆయన తెలిపారు. మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు. బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## గీతామందిరంలో విశేష పూజలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ధనుర్మాసం సందర్భంగా ఆదివారం స్థానిక గీతా మందిరంలో విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి వరదా హరిగోపాల్ నాగమణి దంపతులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గీతామందిరంలో స్వామివారికి ఊంజల సేవ, విష్ణుసహస్ర నామ పారాయణ, తిరప్పావైపాసుర ప్రవచనము, దివ్య ప్రబంధల అనుసంధానం తదితర కార్యక్రమాలు జరిగాయి. భక్తులు పెద్దఎత్తున పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్యవైశ్య కోశాధికారి తమ్మన సతీష్కుమార్, ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# భవాని దీక్ష వస్త్రాలను తీసే పనులను వేగవంతం చేయండి







**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** భవాని దీక్షల విరమణ ఆఖరి రోజు కావడం వల్ల భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నందున వీఎంసి సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ వారు చేస్తున్న పనులను వేగవంతం చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. మంగళవారం రాత్రి ఒంటి గంటకు భవాని దీక్ష విరమణ ఏర్పాట్లను కృష్ణవేణి ఘాట్, సీతమ్మ పాదాలు, హోల్డింగ్ ఏరియా, వినాయకుని గుడి, కెనాల్ రోడ్, దుర్గా ఘాట్, మోడల్ గెస్ట్ హౌస్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భవాని దీక్ష విరమణకు వచ్చిన భక్తులందరూ ఎక్కువ శాతంతో ఉండటంతో రాత్రి వేళలో వీఎంసి సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ చేస్తున్న పనిని వేగవంతంగా చేసి భక్తులందరికీ ఎటువంటి లోపం లేకుండా చేసుకోవాలని అన్నారు. భవాని దీక్ష విరమణ లో భక్తులు తీసే దుస్తులను ఎప్పటికప్పుడు కన్వేయర్ బెల్ట్ ద్వారా తీసివేయాలని, అవసరమైతే కన్వర్ బెల్ట్ ద్వారా తీసిన దుస్తులను వేసే ట్రక్కులను పెంచమని అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల త్రాగునీటి సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా, భక్తుల రద్దీగా ఉండటం వల్ల త్రాగునీటిని స్టాక్ పాయింట్ నుండి వాటర్ పాయింట్ వరకు రవాణా చేసేటప్పుడు ఇంకొంచెం సమయం పడుతుంది కాబట్టి ముందుగానే అప్రమత్తంగా ఉంటూ ఆ రవాణా సమయం ఎంత పడుతుందో దానికి అనుగుణంగా ప్రణాళికను సిద్ధం చేసుకుని త్రాగునీటి ప్యాకెట్లను, బాటిల్లను ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. దుర్గా ఘాట్ వద్ద గల మోడల్ గెస్ట్ హౌస్ లో ఉన్న కంట్రోల్ రూమ్ లో ఉండే సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరా ద్వారా జరుగుతున్న పనిని, అధికారులను, సిబ్బందిని పరిరక్షించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.







# గొల్లపూడి నుండి చిన్న అవుటపల్లి వరకు పశ్చిమ బైపాస్ పరిశీలించిన సీపీ

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** భవాని దీక్ష విరమణ సందర్భంగా విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగింది. ఈ నేపథ్యంలో గొల్లపూడి మైలురాయి సెంటర్ వద్ద నుండి ఇన్నర్ రింగ్ రోడ్డు మీదగా ట్రాఫిక్‌ను మళ్ళించారు. ఈ క్రమంలో రామవరపాడు రింగ్ సెంటర్ ఏరి యాలో విపరీతంగా రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో విజయవాడలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు తాత్కాలికంగా వాహనాలను విజయవాడ లోనికి రాకుండా గొల్లపూడి నుండి పశ్చిమ బైపాస్ మీదుగా మళ్లించడం జరిగింది. పశ్చిమ బైపాస్ రోడ్డు ఇంకా మరమ్మతుల్లో ఉన్న నేపథ్యంలో వాహనదారులు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండాలని తగు సూచనలతో ఉన్న బోర్డు లను ఏర్పాటు చేసి వాహనా దారులను మళ్లించారు.

రానున్న నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలు నేపథ్యంలో నగరంలో మరింత వాహన రద్దీ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ లో దీని తగ్గించడానికి పశ్చిమ బైపాస్ ను ఉపయోగించాలని ఆలోచనతో బుధవారం పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు, ట్రాఫిక్ ఏ.డి.సి.పి ఎ.వి.ఎల్. ప్రసన్న కుమార్, ట్రైనీ ఐ.పి.ఎస్. వి మనీషా, గన్నవరం ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్, మేఘా కన్స్ట్రక్షన్ లైజన్ ఆఫీసర్ మురళితో కలిసి చిన్న అవుటపల్లి నుండి గొల్లపూడి వరకు గల పశ్చిమ బైపాస్ రోడ్డును పరిశీలించి పెండింగ్ ఉన్న పశ్చిమ బైపాస్ పనుల గురించి విచారించి పోలీస్ తరుపున ఏమైనా చేయవలసిన సహాయం అందించడం జరుగుతుందని, త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# నగరంలో విస్తృతంగా తనిఖీలను నిర్వహిస్తున్న ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు









**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, రోడ్డు ప్రమాదాల నివారణ అదే విధంగా ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతపై, వాహనాదారులలో హెల్మెట్‌పై అవగాహన కల్పించేందుకు నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి కృష్ణ మూర్తి నాయుడు పర్యవేక్షణలో ట్రాఫిక్, లా & ఆర్డర్ పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి నగరంలోని అన్ని ముఖ్య ప్రదేశాలలో వాహనదారులపి విస్తృతంగా తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీలలో హెల్మెట్ ధరించని వాహనదారులను హెల్మెట్ వలన ఉపయోగాలను గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న జరిమానాలను వెంటనే చెల్లించాలని, మీ ఫోన్‌లోనే జరిమానాలు చెల్లించవచ్చు అని తెలియజేస్తూ హెల్మెట్ పెట్టుకోకపోతే జరిమానాలు విధించడంతో పాటు వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలియజేసారు. బుధవారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ ద్వారా పెండింగ్ చలానాలు, హెల్మెట్ ధరించని 1651 మంది వ్యక్తుల వద్ద నుండి రూ.6,33,490ల రుసుము కలెక్ట్ చేశారు. పెండింగ్ చలాన్ లను https://echallan.parivahan.gov.in/index/accused-challan లింక్ ద్వారా చెల్లించవచ్చు, పెండింగ్ చలానాలు ఉన్న అందరికి మెసేజ్ లను పంపడం జరిగింది. ఆ మెసేజ్ లలో ఉన్న లింక్ ఓపెన్ చేసి అయినా కట్టచ్చు. అదే విధంగా అన్ని పోలీస్ స్టేషన్స్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగింది. వాహనదారులు తమకు విధించిన చలాన్ లను 90 రోజులలో చెల్లించని యెడల వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంది. ఈ క్రమంలో సచివాలయ మహిళా పోలీస్ సిబ్బందితో హెల్మెట్ వలన ఉపయోగాల గురించి, పెండింగ్ చలానాలను వారి వారి ఫోన్ల ద్వారా చెల్లించే విధానంపై అవగాహన కల్పించడం జరుగుతుంది. అదేవిధంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో మైక్ అనౌన్సుమెంటు చేయించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించడం లో కీలకంగా వ్యవహరించి అత్యధిక చలానాలను వసూలు చేసిన అజిత్ సింగ్ నగర్ ఇన్స్పెక్టర్ బి.హెచ్ వెంకటేశ్వర్లుని, కృష్ణలంక ఇన్స్పెక్టర్ ఎస్.ఎస్.ఎస్.వి.నాగరాజుని, గ్రామ సచివాలయ మహిళా పోలీసులలో అజిత్ సింగ్ నగర్ పి. ఎస్.కు చెందిన పి. గాయత్రి, కృష్ణలంక పి. ఎస్.కు చెందిన ఎం. రాజేశ్వరి లను పోలీస్ కమీషనర్ అభినందించారు. కావున మోటార్ సైకిల్ వాహనాధారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనదారులందరు రహదారి భద్రత నియమాలు పాటించి పోలీస్ వారికి సహకరిస్తారని జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు కోరారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999